# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఖమ్మం - వరంగల్ - నల్గొండ

శుక్రవారం, 14 ఆగష్టు 2026


### ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లై

## అధికారుల నిర్లక్ష్యం..




- పక్కదోవ పడుతున్న సిఎంఆర్ ధాన్యం
- రైస్ మిల్లర్లను కాపాడుతున్న సివిల్ సప్లై అధికారులు
- కోట్ల రూపాయల కుంభకోణంలో సివిల్ సప్లై అధికారులకు వాటా ఎంత?
- నామమాత్రంగా రైస్ మిల్లర్లకు నోటీసులు
- తూ...తూ మంత్రంగా ఒకరిద్దరిపై చర్యలు
- సిఎంఆర్ ధాన్యం వందల కోట్ల రూపాయల భారీ కుంభకోణంకి సూత్రధారుని కాపాడిది ఎవరు?
- ముస్లిం లీగ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బాజీ బాబా

8



### ప్రజా ఆరోగ్యం..విద్యార్థుల

## భవిష్యత్తే మా ధ్యేయం..

- ఎమ్మెల్యే జారె
- 'మన ఎమ్మెల్యే - మన బడి' కార్యక్రమానికి శ్రీకారం...
- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోఆకస్మిక తనిఖీ...
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడి సేవలపై ఆరా

5



3

### భువనగిరి ప్రధాన రహదారి "ఫుట్ పాత్"

## తిప్పలు ఇంకా ఎన్నాళ్ళో...!

### పాదాచారులకు నిత్యం సాహస యాత్రే...!!

- నాలుగు సంవత్సరాల నుండి ఆగుతూసాగుతూ కొనసాగుతూనే అసంపూర్తిగా పనులు
- నిత్యం ఎక్కడో ఒకచోట చిన్నపాటి ప్రమాదాలు




- కల్లూరు మున్సిపాలిటీలో 96 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికుల అవస్థలు
- నిధుల కొరతతో వేతనాల చెల్లింపులో జాప్యం
- నిధులు కొరతతో మున్సిపాలిటీ అభివృద్ధి ప్రశ్నార్థకం
- సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు

### 9 నెలలుగా జీతాల కోసం

# ఎదురుచూపులు

మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా.. ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 96 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత 9 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్లూరు, ఆగస్టు 13 (నినాదం)




### బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై

## ఆటోమేటిక్ కుట్టుమిషన్లు

- మేర కులస్తులకు తొలి ప్రాధాన్యం
- ఒక్కో నియోజకవర్గంలో 1,000 మందికి లబ్ధి
- మార్నింగ్ వాక్‌తో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు
- మహిళలకు 30 రకాల ఉచిత రక్త పరీక్షలు
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

6

# సండ్రపై అసత్య ప్రచారం తగదు

- వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి
- బీఆర్ఎస్ నాయకుడు కొరకొప్పు ప్రసాద్



**కల్లూరు, ఆగస్టు 13 (నినాదం):**

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సండ్ర వెంకట వీరయ్యపై పిడమర్తి రవి సామాజిక మాధ్యమాల వేదికగా చేస్తున్న నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకుడు కొరకొప్పు ప్రసాద్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల ఆదరణతో సండ్ర వెంకట వీరయ్య వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేశారని గుర్తుచేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు.సండ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా సండ్రకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు సరికాదు రాజకీయ విమర్శలు ప్రజా సమస్యలు, అభివృద్ధి, విధానాలకే పరిమితం కావాలని ప్రసాద్ అన్నారు. వ్యక్తిగత జీవితాలు, కుటుంబ సభ్యులను రాజకీయ విమర్శల్లోకి లాగడం మంచి సంప్రదాయం కాదని పేర్కొన్నారు.సండ్ర కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. సండ్ర కుమారులు హైదరాబాద్‌లో ఉంటూ తమ ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నారని, వారు ఆస్ట్రేలియాలో ఉంటున్నారంటూ జరుగుతున్న ప్రచారం నిరాధారమని తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారుసమాజంలో జరిగే ప్రతి ఘటనను రాజకీయ నాయకులకు, వారి కుటుంబ సభ్యులకు ఆపాదించడం ఎంతవరకు సమంజసమని ప్రసాద్ ప్రశ్నించారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, ఎవరి పనితీరు ఏమిటో వారికి స్పష్టంగా తెలుసన్నారు. మాటల గారడీతో ప్రజలను ఎక్కువ కాలం మభ్యపెట్టడం సాధ్యం కాదని, నాయకుల వ్యవహారశైలి, పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా నిరాధార ఆరోపణలకు స్వస్తి పలికి, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని పిడమర్తి రవికి సూచించారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి..

- వైద్యాధికారి డాక్టర్ రవి
- బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**డోర్నకల్ /మరిపెడ (నినాదం)**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ,ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి సూచించారు.బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండలంలోని గాలివారిగూడెం,ఎల్లంపేట గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.ఈ శిబిరాలకు డాక్టర్ గుగులోతు రవితో పాటు గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి,ఎల్లంపేట సర్పంచ్ గండి రాధమ్మ,ఎంఎల్‌హెచ్‌పీలు సతీష్,అమిత హాజరయ్యారు.వైద్యులు సుమారు 280 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్,వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఇంటి లోపల,బయట పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పగటిపూట కుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాప్తి చెందుతుందని,ఈ దోమలు మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని తెలిపారు.ఇంటి పరిసరాల్లోని కుండీలు, కూలర్లు, ఉపయోగం లేని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దోమల నియంత్రణతో వ్యాధులను అరికట్టవచ్చని,పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ప్రస్తుతం ఆహారపు అలవాట్లు,వాతావరణ మార్పులు,కాలుష్యం కారణంగా అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని డాక్టర్ రవి తెలిపారు.ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయ కుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.బిజీ జీవనశైలి కారణంగా చాలామంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో చిన్న వయసులోనే బీపీ,షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.నిత్యం వ్యాయామం చేయడంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవాలని,ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీదేవి, కార్యదర్శులు మంజుల, స్వప్న, ఏఎన్ఎంలు హుస్సేన్ బి,విజయ, బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత, ఆశా వర్కర్లు జ్యోతి, మాధవి, గణిత, పార్వతి, రమాదేవి, జ్యోతి, ఉపేంద్ర, నీల, కారోబార్ హుస్సేన్, గ్రామ పెద్దలు,గ్రూప్ లీడర్లు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ సిటీ వెంచర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..

**అభివృద్ధి పేరుతో కొనుగోలుదారులను మోసం చేసిన వెంచర్ నిర్వాకుడు**



**డోర్నకల్ /మరిపెడ ( నినాదం)**

తమ జీవితకాల కష్టాన్ని పెట్టుబడిగా పెట్టి వెంచర్లలో ప్లాట్లను కొనుగోలు చేస్తే మోసం చేశారని బాధితులు మీడియా సమావేశంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బయ్య పాలెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రీన్ సిటీ పేరుతో వెంచర్ ను ఏర్పాటు చేసిన చంద్రు రాజ్ కుమార్ ప్లాట్ కొనుగోలుదారులను ఆకర్షించేందుకు అనేక అభివృద్ధి పనులు చూపించి,ప్లాట్ ను ఎలాంటి అభివృద్ధి చేయకుండా కొనుగోలుదారులుగా మోసపోయామని బాధితులు తమ గోడును వెళ్లిబుచ్చుకున్నారు. ప్లాట్ అమ్మకం దారుడు చంద్రు రాజ్ కుమార్ బ్రోచర్లలో ప్లాట్ కు పహరి గోడ నిర్మిస్తామని,విద్యుత్ సౌకర్యం,చిల్డ్రన్ పార్క్,స్ట్రీట్ లైట్,ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ లాంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్లాట్ కొనుగోలుదారులను మోసం చేశారన్నారు. తమ జీవితకాల కష్టాన్ని ధారగా పోసి గ్రీన్ సిటీ వెంచర్ లో ప్లాట్ కొనుగోలు చేసినందుకు దారుణంగా మోసపోయామన్నారు. కొనుగోలుదారుల నుండి పూర్తి పైసలు కట్టించుకొని ప్లాట్ కూడా రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. భూమిపై పెట్టుబడి పెట్టిన వారు ఎవరు మోసపోరని,అబద్ధపు మాటలు చెప్పి ప్లాట్లను కొనుగోలు చేసిన తర్వాత మాకేమీ తెలియనట్టుగా మోసం చేసి గ్రీన్ సిటీ వెంచర్ నిర్వాకుడు చంద్రు రాజకుమార్ వెళ్లిపోయారని,తమ ఫోన్లను కూడా సమాధానం చెప్పడం లేదన్నారు.కావున గ్రీన్ సిటీ వెంచర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్లాట్లను కొనుగోలు చేసి మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని వేడుకున్నారు.. వెంచర్ బాధితులు కేలోత్ బిక్షపతి బిల్యా నాయక్ తండ కాంపల్లి,కేలోత్ లచ్చిరాం బిల్యా నాయక్ తండా కాంపల్లి,మాలోత్ ప్రతాప్ సింగ్ మాంజ్యా తండా ఎడ్జెర్ల,బోడ వెంకన్న బిల్యా నాయక్ తండ,మాలోత్ కిరణ్ ఏడ్చర్ల,చాపల సుభద్ర కోటగడ్డ బయ్యారం, మిడతపల్లి నరసింహారావు రఘునాథ్ పాలెం, గండు మల్లయ్య రఘునాథపాలెం బాధితులు తమకు న్యాయం చేయాలని, గ్రీన్ సిటీ వెంచర్ నిర్వాహకుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.



## విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

**మోటకొండూరు: ఆగస్టు 13(నినాదం)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మోటకొండూరు గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ వంగాల నిఖిత ఉపేందర్, మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ వంగపల్లి సిద్ధమ్మ విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులను అందజేసిందని తెలిపారు.ఉచిత యూనిఫాంల పంపిణీతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం నిరంతరం పనిచేస్తా..

**బీజేపీ కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు**



**నల్లబెల్లి, ఆగస్టు 13 (నినాదం):**

రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని బీజేపీ కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు అన్నారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యతపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దండుకిషన్‌లకు బచ్చు వెంకటేశ్వర్‌రావు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతను అప్పగించిన నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

**రైతులకు అండగా కిసాన్ మోర్చా**

రైతులకు సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ఎదురయ్యే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని బచ్చు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. రైతులు ఏ సమస్యతో వచ్చినా అందుబా టులో ఉంటూ వారి తరఫున పోరాడుతానన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. అర్హులైన రైతులకు పథకాల ప్రయోజ నాలు అందేలా అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన చోట అధికా రుల సహకారంతో సమస్యలనుపరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం**

కిసాన్ మోర్చాను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ రైతులు, పార్టీ కార్యకర్తలకుఅందుబాటులో ఉంటానన్నారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యత అప్పగించిన జిల్లా నాయకత్వానికి, ఎన్నికకు సహకరించిన నల్లబెల్లి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరోసారి బచ్చు వెంకటేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎంపీ రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

**మధిర ప్రతినిధి (నినాదం):**

రేణుక చౌదరి పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలో ఘనంగా వేడుకలు గురువారం జవ్వాజి ఆనందరావు ఆఫీసులో వారి మిత్ర బృందం కేక్ కట్ చేసి ఫోన్లో రేణుక చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. మధిరలో ఆదరణ అనాథాశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు నిత్యావసర సరుకులు, పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.,ఆర్కే అనాథాశ్రమంలో 30 మంది వృద్ధులకు మానసిక వికలాంగులకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జవ్వాజి ఆనందరావు మాట్లాడుతూ రేణుకమ్మ సేవాస్ఫూర్తి మరెందరకో ఆదర్శం రేణుకా చౌదరి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని పేదల పాలిట పెన్నిధి అని మరియు మరిన్ని ఉన్నత ఉన్నత పదవులు అధిరోహించాలి అని దేవుని ఆశీస్సులు ఆమెకి మెండుగా ఉండాలని మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు జవాజి ఆనందరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మండల నాయకులు ఆవులు గురుబ్రహ్మం, జిల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి మ వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# 9 నెలలుగా జీతాల కోసం
# ఎదురుచూపులు

- కల్లూరు మున్సిపాలిటీలో 96 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికుల అవస్థలు
- నిధుల కొరతతో వేతనాల చెల్లింపులో జాప్యం
- నిధులు కొరతతో మున్సిపాలిటీ అభివృద్ధి ప్రశ్నార్థకం
- సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు




కల్లూరు, ఆగస్టు 13 (నినాదం)

మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా.. ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 96 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత 9 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిధుల కొరతతో వేతనాల చెల్లింపులో జాప్యం**

మున్సిపాలిటీలో నిధుల కొరత, పరిపాలనలో స్థిరత్వం లేకపోవడం కారణంగా వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని కార్మికులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు వరుసగా ఆరుగురు కమిషనర్లు మారడంతో సమస్య పరిష్కారంలో జాప్యం ఏర్పడిందని చెబుతున్నారు. అధికారులు మారుతున్నా.. తమ వేతనాల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ చొరవతో పెండింగ్‌లో ఉన్న వేతనాల్లో రెండు నెలలకు సంబంధించిన జీతాలు చెల్లించినట్లు కార్మికులు తెలిపారు. దీంతో కొంత ఊరట లభించినప్పటికీ ఇంకా పలు నెల వేతనాలు అందాల్సి ఉందని పేర్కొన్నారు.

**సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు**

వేతనాల సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ సిబ్బంది కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. సమస్యను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లగా.. త్వరలో సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. అయితే హామీ ఇచ్చిన గడువు దాటిపోయినా పూర్తిస్థాయిలో వేతనాలు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నా రు. నెల తరబడి వేతనాలు అందకపోవ డంతో పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, అప్పుల చెల్లింపులు భారంగా మారాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ప్రతిరోజూ విధులకు హాజరవుతూ పట్టణ పారిశుద్ధ్యాన్ని కాపాడుతున్నామని, తమకు రావాల్సిన వేతనాలను మాత్రం సకాలంలో చెల్లించాలని కోరుతున్నారు.

**నిధులు కొరతతో మున్సిపాలిటీ అభివృద్ధి ప్రశ్నార్థకం**

నిధుల కొరతకు శాశ్వత పరిష్కారం చూపడంతోపాటు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా సకాలంలో వేతనాలు అందేలా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు. వేతనాలు తరచూ పెండింగ్‌లో పడకుండా మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

---

## భువనగిరి ప్రధాన రహదారి "ఫుట్ పాత్"
# తిప్పలు ఇంకా ఎన్నాళ్ళో...!

**పాదాచారులకు నిత్యం సాహస యాత్రే...!!**

యాదాద్రి భువనగిరి ఆగస్టు13(నినాదం)

భువనగిరి మున్సిపాలిటీని జిల్లా స్థాయిలో ఉండే విధంగా ప్రధాన రహదారి పై సుమారు 30 కోట్లు నిధులతో నాలుగు కిలోమీటర్లు ఇరువైపుల 50 ఫీట్ల రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్ ఫుట్ పాతులు నిర్మాణాలు చేపట్టడానికి గత ప్రభుత్వం పనులు చేపట్టింది. డివైడర్ సెంటర్ లైటింగ్ అండర్ డ్రైనేజ్ పనులు పూర్తిచేసినప్పటికీ ఫుట్ పాతుల సుందరీకరణ పనులు గత నాలుగు సంవత్సరాల నుండి ఆగుతూ సాగుతూ కొనసాగుతూనే అసంపూర్తిగా పనులతో పట్టణ ప్రజలకు వ్యాపార సంస్థలకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. హెచ్ఎండిఏ నిధులు మున్సిపల్ అధికారుల సమన్వయ లోపం పాలకుల పట్టింపు లేకపోవడం పట్టణ ప్రజలకు శాపంగా మారింది. అభివృద్ధి ఎంత అవసరమో ప్రజలకు మెరుగైన ఫుట్పాతులు అంతే అవసరమని ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాలకు ఫుట్పాతులు ఇబ్బందులను తొలగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. పట్టణంలో సాగుతున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులు నత్త నడకను తలపిస్తూ ప్రజా ధనానికి ప్రజల ఓపిక పరీక్షగా మారాయి. అభివృద్ధి పేరిట మొదలుపెట్టిన ఈ పనులు ముగింపుకు నోచుకోకపో వడం అసహనాన్ని పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నడవడానికి పాదాచారులు యువకులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రధాన రహదారిపైనే నడవ వలసిన దుస్థితి ఏర్పడింది. దీనివల్ల నిత్యం ఎక్కడో ఒకచోట




చిన్నపాటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు వ్యాపారుల పరిస్థితి వరుణాతీతంగా మారింది. దుకాణాల ముందు పనుల సంపూర్తిగా ఉండని వినియోగదారులు రావడానికి జంకుతున్నారు. అసలే పట్టణంలో వ్యాపారాలు పూర్తిగా క్షీణించి తీవ్ర ఆర్థిక నష్టాలను మూట కట్టుకోవాల్సి వస్తుంది అని వ్యాపారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు నలుగురు మున్సిపల్ చైర్మన్లు, పలువురు కమీషనర్లు మారారు. అధికారులు ప్రజాప్రతిని మారుతున్నారే తప్ప.... ఈ పనులు రూపురేఖలు మాత్రం మారడం లేదు. కొత్తగా వచ్చే అధికారులు సమీక్షలు నిర్వహించడం త్వరలో పూర్తి చేస్తాం అని చెప్పడమే తప్ప ఆచరణలో పురోగతి శూన్యంగా కనిపిస్తోంది. మున్సిపాలిటీ నిధులు సద్వినియోగం కాకపోవడం కాంట్రాక్టు నిర్లక్ష్యంపై పాలకుల స్పందన లేకపోవడంతో ప్రధాన కారణమని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టి పాదాచారులకు ఫుట్ పాతులను అందుబాటు లోకి తేవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఫుట్ పాతులను పూర్తిచేయాలి**



భువనగిరి మున్సిపాలిటీ ప్రధాన రహదారిలో ఫుట్ పాత్‌లు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించడం పట్ల పట్టణ ప్రజలకు శాపంగా మారింది. ఫుట్పాతులు అసంపూర్తిగా ఉండడంతో పాదాచారులు రోడ్లపైన వెళ్లవలసి వస్తుంది. కొన్ని చోట్ల కబ్జాకు గురి కావడంతో రోడ్డుపైన వాహ నాలు వెళ్లాల్సిన చోట విద్యార్థులు యువకులు మహిళలు వృద్ధులు వెళ్లడంతో ప్రధాన రోడ్డు ఇరుకుగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ప్రాణాలను చేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది. వెంటనే ప్రధాన రహదారిపై ఫుట్ పాతులను పూర్తిచేయాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- తాళ్లపల్లి చంద్రశేఖర్

---

## రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్

తల్లాడ, ఆగస్టు 13 (నినాదం)



కేంద్ర మాజీ మంత్రి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరికి ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, తల్లాడ మండలం పాత పినపాక గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఢిల్లీలోని ఆమె నివాసానికి వెళ్లిన వారు రేణుకా చౌదరికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుకా చౌదరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో ఖమ్మం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఆమె చేసిన సేవలను వారు గుర్తుచేశారు. జిల్లా అభివృద్ధి కోసం ఆమె నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా రేణుకా చౌదరి ఆధ్వర్యంలో జిల్లాకు మరిన్ని నిధులు సమకూరి, అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తాళ్ల సుధారాణి

తల్లాడ, ఆగస్టు 13 (నినాదం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని గోపాలపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ తాళ్ల సుధారాణి ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారం అందించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్ల సుధారాణి మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన అల్పాహార కార్యక్రమం ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థుల్లో ఆకలి సమస్యను తగ్గించి చదువుపై ఏకాగ్రత పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానోదోహదపడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు ప్రతిరోజూ పరిశుభ్రమైన మినరల్ వాటర్‌ను అందించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శనక్కాయల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు హేమలత, పాఠశాల వంట మనిషి తాళ్ల రాణి, స్కావెంజర్ రవిబాబు, గ్రామ పెద్దలు తాళ్ల వెంకటేశ్వర్లు, సుంకర వెంకటేశ్వర్లు, నాగబాబు, గురవయ్య, చిలుకూరి మోహన్‌రావు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాలో గుండెపోటుతో యువకుడి మృతి
### కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లి, ఆగస్టు 13 (నినాదం)

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన ములకలపాటి రవీంద్రబాబు (రవి) కుమారుడు ములకలపాటి పార్థసారథి (పార్థు) అమెరికాలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అకాల మరణం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం కిష్టారం గ్రామంలోని ములకలపాటి రవీంద్రబాబు నివాసానికి వెళ్లిన డాక్టర్ మట్టా దయానంద్, పార్థసారథి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్థసారథి మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సర్పంచ్ నరకుల్ల రాజేశ్వరి అప్పారావు, నరకుల్ల రవి, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంత సుమలత, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మలిరెడ్డి మురళిరెడ్డి, కమల్ పాషా, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సండ్రపై పిడమర్తి రవి వ్యాఖ్యలు..

# భగ్గుమన్న బీఆర్ఎస్

**కల్లూరు, ఆగస్టు 13(నినాదం):**

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సండ్ర వెంకట వీరయ్యపై పిడమర్తి రవి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పిడమర్తి రవి తీరును ఖండించారు. రాజకీయ విమర్శలు ప్రజా సమస్యలు, విధానాలకే పరిమితం కావాలని, వ్యక్తిగత విమర్శలు, కుటుంబ సభ్యులను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరికాదని అన్నారు. సండ్రపై విమర్శలు చేయడం ద్వారా పిడమర్తి రవి ఏం సాధించాలనుకుంటున్నారని నాయకులు ప్రశ్నించారు. "సండ్ర పేరు చెప్పకుండా మీ రాజకీయ ప్రచారం సాగదా? ప్రజా సమస్యలపై మాట్లాడండి.. మీ రాజకీయ కార్యాచరణ ఏమిటో ప్రజలకు చెప్పండి" అంటూ ఘాటుగా స్పందించారు. వ్యక్తిగత దూషణలు రాజకీయ సంస్కృతి కాదని, రాజకీయంగా ఎదుర్కోవాలంటే రాజకీయ అంశాలపైనే విమర్శలు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఇతర ఆరోపణలకు సంబంధించి వాస్తవాలను పోలీసులు, దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలే తేల్చాల్సి ఉంటుందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తికాకముందే ఆరోపణలను రాజకీయంగా ఉపయోగించుకుని వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం బాధ్యతాయుతమైన విధానం కాదన్నారు. ఆధారాలు ఉంటే సంబంధిత సంస్థలకు అందించాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసి వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీయడం తగదని అన్నారు.సండ్ర కుటుంబ సభ్యులను రాజకీయ విమర్శల్లోకి తీసుకురావడాన్ని కూడా బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. "మాకు కూడా మాట్లాడటం వచ్చు.. కానీ కుటుంబాలను రాజకీ యాల్లోకి లాగడం మా సంస్కారం కాదు" అని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా తప్పు చేస్తే సంబంధిత వ్యక్తులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇతర కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు.సండ్ర వెంకట వీరయ్యపై పదేపదే విమర్శలు చేయడం ద్వారా రాజకీయంగా గుర్తింపు పొందాలనే ప్రయత్నం ఫలించదని నాయకులు అన్నారు. ప్రజలు నాయ కుల మాటలను కాకుండా వారి పనితీరును గమని స్తారని పేర్కొన్నారు. సండ్రపై అసత్య ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు మౌనంగా ఉండబోవని, రాజకీయంగా తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఇకనైనా పిడమర్తి రవి బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై మాట్లాడా లని సూచించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు, మండల బిఆర్ఎస్ నాయకులు కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు, పెనుబల్లి నాయకులు చక్కిలాల మోహన్ రావు, కోటగిరి సుధాకర్,తల్లాడ నాయకులు రెడ్డం వీరమోహన్ రెడ్డి,దుగ్గిదేవర వెంకట లాల్, షేక్ చాంద్ పాషా,కూసంపూడి మహేష్ కేతినేని చలపతి రావు, విరి తోపాటు వేంసూరు మండలానికి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు



## వేడుకకు ఓ మంచి ఆలోచన..

# విద్యార్థులకు తిథి భోజనం

**పంతులుపల్లి పాఠశాలలో అమెరికా శాస్త్రవేత్త దంపతుల సేవా కార్యక్రమం**

**నల్లబెల్లి, ఆగస్టు 13 (నినాదం):**

వ్యక్తిగత వేడుకలను సామాజిక సేవతో ముడిపెట్టి విద్యార్థులకు చేయూతనందించారు అమెరికాలో స్థిరపడిన శాస్త్రవేత్త దంపతులు. నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి పాఠశాలలో పీఎం పోషణ్ కార్యక్రమంలో భాగంగా తిథి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ 20వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గీసుకొండకు చెందిన డాక్టర్ పసునూటి స్వాతి--కళ్యాణ్ దంపతులు విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ.. డాక్టర్ స్వాతి--కళ్యాణ్ దంపతులు అమెరికాలో స్థిరపడినప్పటికీ తమ స్వగ్రామ ప్రాంతంలోని విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు తిథి భోజనం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనానికి అదనంగా దాతల సహకారం లభించడం వల్ల విద్యార్థులకు మరింత పౌష్టికాహారంఅందించేందుకు అవకాశం కలుగుతోందని చెప్పారు.



**విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం**

పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, పోషణ, క్రీడా ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. తిథి భోజనం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించడంతో పాటు సమాజంలోని దాతలు, పాఠశాలల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. డాక్టర్ స్వాతి--కళ్యాణ్ దంపతుల సౌజన్యంతో త్వరలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. క్రీడా దుస్తులు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు క్రీడల్లో మరింత ఉత్సాహంగా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు చేపడుతున్న దాతలను పాఠశాల సిబ్బంది అభినందించారు. పాఠశాలలకు అవసరమైన సహకారం అందించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థుల పోషణ, క్రీడలు, విద్యా సామగ్రి తదితర అంశాల్లో సమాజం నుంచి లభించే సహకారం పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ విష్ణు, ఉపాధ్యాయుడు కునమల్ల రాజన్‌బాబు, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు తిథి భోజనం అందించిన డాక్టర్ పసునూటి స్వాతి--కళ్యాణ్ దంపతులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్**

**సత్తుపల్లి, ఆగస్టు 13 (నినాదం)**

రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి జన్మదినాన్నిపురస్కరించుకోని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ మాట్లాడుతూ రేణుకా చౌదరి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి విశేషంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, కమల్ పాషా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు మలిరెడ్డి మురళిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.



## అల్పాహార కార్యక్రమం ప్రారంభం

**వైరా, ఆగస్టు 13( నినాదం) :**

వైరా మున్సిపాలిటలోని 13వ వార్డులో చారిత్రక ప్రాధాన్యం ఉన్న గుట్టబడిలో ఆ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ సీతారాములు గురువారం అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – హరేకృష్ణ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అత్యంత పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం అభినందనీయమని కొనియాడారు. మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ మంచి పోషక విలువలతో కూడిన మెనూను విద్యార్థిని విద్యార్థులకు అందించటం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక వికాసాన్ని అభివృద్ధి చేయటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాసచారి, సీనియర్ ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు ,వి. శైలజ జి..వాసు, కే.లక్ష్మి, యాసా కృష్ణకుమారి, షేక్. సల్మా సుల్తానా, తేజావత్ దీప, మొగలాబి, వాణిశ్రీ, విద్యార్థుల తల్లితండ్రులు రాంబాబు, శ్రీనివాసరావు, పుల్లయ్య తదితరులు పాల్గొని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను వహిస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హర్ ఘర్ తిరంగాలో భాగంగా బైక్ ర్యాలీ

**కమలాపూర్, ఆగస్టు 13 (నినాదం)**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రబారి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 80 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు, దేశ ప్రజల ఐక్యతను చాటేందుకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. దేశ సమైక్యతను దేశ ఐక్యతను సూచించడానికి, కాపాడడానికి భారతీయులందరూ ఏకమవాల్సిన అవసరం ఉందన్నారు. గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ వరకు ఒకే నినాదంతో పని చేయాలన్నారు. ఈ దేశం పై అనేక కుట్రలు చేసినా కూడా భారతీయులందరూ ఒకే తాటిపై నిలుచొని ఇదే మా భారత దేశమని గొంతెత్తి నినదించి ప్రధాన నరేంద్ర మోడీ అండగా ఉన్నామని కులాలకు, మతాలకు అతీతంగా దేశం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పబ్బు సతీష్, కొత్త పల్లి రాజు, పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య హోమములు

**హుజూర్నగర్ (మఠంపల్లి) ఆగస్టు 13 (నినాదం ):**

శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాల మున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమా చార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోత ముగా నిర్వహించబడినది. మధ్యాహ్నం దేవాలయం వారు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 110మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.



## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్**

**హుజుర్నగర్ ఆగస్టు 13 (నినాదం ):**

స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. జాతీయ జెండా మన దేశ గౌరవా నికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ చేతిలో జాతీయ పతాకాన్ని పట్టుకుని తిరంగా యాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. హుజూర్‌నగర్ పట్టణం మొత్తం త్రివర్ణ పతాకాలతో కళకళలాడేలా చేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు మండల అధ్యక్షులు మాడుగుల లక్ష్మీనారా యణ, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రాళ్ళబండి రామా రావు, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు

**కాటారం, ఆగస్టు 13( నినాదం):**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక సూచించారు. గురువారం పీహెచ్‌సీ పరిధిలోని దేవరాంపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వర్షాకాలంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా దామరకుంట గ్రామంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌తో పాటు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ సుమన్, డాక్టర్ వందన, సర్పంచ్ పాగే ఆమనీ సురేష్, ఏఎన్ఎంలు సరోజన, రజిత, ఎంఎల్‌హెచ్‌పీ మహిళా హెల్త్ సూపర్‌వైజర్ సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్లు విజయలక్ష్మి, రజిని, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సరిత, లక్ష్మి, జ్యోతి, సంధ్య,, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యం..విద్యార్థుల

# భవిష్యత్తే మా ధ్యేయం..

- ఎమ్మెల్యే జారె
- 'మన ఎమ్మెల్యే - మన బడి' కార్యక్రమానికి శ్రీకారం...
- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లోఆకస్మిక తనిఖీ...
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడి సేవలపై ఆరా

**దమ్మపేట, ఆగస్టు 13(నినాదం):**

ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ స్పష్టం చేశారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో "నేను సైతం చేయూత" కార్యక్రమంలో భాగంగా.. నూతనంగా రూపకల్పన చేసిన "విద్యా యాత్ర" మన ఎమ్మెల్యే - మన బడి" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొమ్ముగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించి, వారితో ముచ్చటించారు. తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సదుపాయం, మధ్యాహ్న భోజన వంటశాల, పరిసరాల పరిశుభ్రతను



నిశితంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, స్థానిక పాలన, గ్రామాభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

**వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించొద్దు..**

అనంతరం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల్లో పేదలకు నాణ్యమైన సేవలు అందించడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**యాదాద్రి భువనగిరి ఆగస్టు 13(నినాదం)**

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా "హర్ ఘర్ తిరంగా యాత్ర" జిల్లా కన్వీనర్ తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి రైల్వే స్టేషన్ నుండి ఈ ర్యాలీలో 'భారత మాతకు జై', 'వందే మాతరం' దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ ఉత్సాహంగా ముందుకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు."నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు దేశ భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది. దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగుతూ భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో మీ వంతు పాత్ర పోషించాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ భావాలు పెంపొందించుకోవాలని




ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి పైన జాతీయ జెండాని ఎగర వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా కో - కన్వీనర్ పట్నం కపిల్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్, మాయ దశరథ, తుమ్మల మురళీధర్ రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, పడమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్, కొప్పుల యాదిరెడ్డి, కదూరి అచ్చయ్య, జైనపల్లి శ్యామ్ సుందర్, పట్నం శ్రీనివాస్, గూడూరు నారోత్తం రెడ్డి, తిరంగ్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఎందుకియ్యలే

**కమలాపూర్, ఆగస్టు 13 (నినాదం)**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు ఇచ్చా మని చెపుతున్న కాంగ్రెస్ నాయకులు వారికి ఇంకా ప్రొసీడింగ్స్ ఎందుకివ్వలేదని సహకార బ్యాంకు వైఎస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనా రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ నాయకులు పలు గ్రామాల సర్పంచ్ లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి నాలుగు వందల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపంపిణీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని, కానీ వాటిని బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నిర్మించిన సంగతి ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు అంటేనే కెసిఆర్ అని గుర్తుకు వస్తాయని తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పర్చకుండా ప్రారంభించా మని గొప్పగా చెప్పుకొన్న కాంగ్రెస్నాయకులు లబ్దిదారులకు నేటి కి పట్టాలు అందించలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని విమర్శిస్తే ఇకనుండి సహించేది లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు డబుల్



బెడ్ రూమ్ ల వద్ద మౌలిక వసతులు కల్పించి నిజమైన నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ల పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ జి,జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి సర్పంచ్ నకీర్త రాజు, సర్పంచ్ కుమ్మరి రాజు,మాజి ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, ఎండపల్లి మల్లారెడ్డి, నాయకులు మాట్ల శ్రీదర్,మాట్లరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల ఎంపీపీ స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌కు వేధింపులు.. డీఈఓకు ఫిర్యాదు

**కామేపల్లి, ఆగస్టు 13(నినాదం);**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల ఎంపీపీ ఎస్ స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గొలుసు సింధుపై అదే పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆమడల ప్రసాద్ సార్ వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తన భార్యకు ఉద్యోగం ఇప్పించాలనే ఉద్దేశంతో, సింధు విధులకు ఆటంకం కలిగిస్తూ, తరగతి గదిలోకి వచ్చి సెల్ ఫోన్‌తో ఫోటోలు, వీడియోలు తీస్తూ ఆమెను బెదిరిస్తున్నారని బాధిత ఇన్‌స్ట్రక్టర్ డీఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులతో తనపై తప్పుడు ప్రచారం చేయిస్తూ, పిల్లలను తన తరగతి గది నుండి బలవంతంగా మొదటి తరగతి గదుల్లోకి మారుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ వేధింపుల వల్ల తన విధులు నిర్వహించడం కష్టంగా మారిందని సింధు వాపోయారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని, తన విధులకు రక్షణ కల్పించాలని ఆమె జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.



## గంజాయి సేవించారనే వార్తలో నిజం లేదు: సిఐ

**కమలాపూర్,ఆగస్టు 13 (నినాదం)**

మండల పరిధిలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవించి, గంజాయి మత్తులో పరస్పరం గొడవపడుతున్నారంటూ ఇటీవల ఒక పత్రికలో (నినాదం కాదు) వచ్చిన వార్తలో నిజం లేదని స్థానిక సీ ఐ పి నవీన్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ మధ్యలో గంజాయి సేవించి మత్తులో దాడులు చేసుకుంటున్నారని వార్తలు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఈ వార్తపై కమలాపూర్ పోలీసులు వెంటనే స్పందించి, సంబంధిత వ్యక్తులను గుర్తించి, వారు గంజాయి సేవించారా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు వైద్య పరీక్షలకు పంపించామని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అందిన నివేదిక ప్రకారం, సదరు వ్యక్తులు గంజాయి సేవించినట్లు ఎటువంటి నిర్ధారణ కాలేదన్నారు. ప్రజలకు సంబంధించిన సున్నితమైన అంశాలపై, ముఖ్యంగా గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వంటి ఆరోపణలపై వార్తలు ప్రచురించే ముందు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించి, వాస్తవాలను నిర్ధారించుకున్న అనంతరం వార్తలను ప్రచురించాలని తెలిపారు. నిరాధారమైన ,లేదా వాస్తవ నిర్ధారణ లేకుండా ప్రచురించే వార్తల వల్ల సంబంధిత వ్యక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులు, మండల ప్రజలు అనవసరమైన ఇబ్బందులకు, భయాందోళనలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా, సమాజంలో అనవసరమైన అపోహలు కూడా ఏర్పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రజలకు ఉపయోగకరమైన, వాస్తవాధారిత సమాచారాన్ని అందించడంలో పోలీసు శాఖతో మీడియా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దిలిప్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత బూట్లు పంపిణీ చేసిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**ములకలపల్లి, ఆగస్టు 13( నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో మూకమామిడి గ్రామపంచాయతీలో గుట్టగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం ప్రభుత్వం అందించిన ఉచిత బూట్లు పంపిణీ చేసిన మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. పిల్లలందరూ శు భ్రంగా,క్రమశిక్షణతో పాఠశాలకు రావాలి అని చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యం.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఉచితంగా ఇచ్చిన బూట్లు సద్వినియోగం చేసుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు జి బద్రు మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రతి సంవత్సరం యూనిఫామ్,బూట్లు,పుస్తకాలు అందిస్తోంది.దీనివల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి బద్రు ఉపాధ్యాయులు బి లక్ష్మణ్,ఎ శ్రీను,కె రాంబాబు,జి కృష్ణ,వాడే రామచంద్రం మరియు పిల్లల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.బూట్లు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై

# ఆటోమేటిక్ కుట్టుమిషన్లు

- మేర కులస్తులకు తొలి ప్రాధాన్యం
- ఒక్కో నియోజకవర్గంలో 1,000 మందికి లబ్ధి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు, ఆగస్టు 13(నినాదం):**
బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందించేందుకు చర్యలు చేపడుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ పథకంలో మేర కులస్తులకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులు**
బీసీ మహిళలు ఈ పథకం కోసం ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని బీర్ల ఐలయ్య సూచించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 మంది చొప్పున మొత్తం 1,19,000 మంది మహిళలకు ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందించనున్నట్లు తెలిపారు. ఒక్కో కుట్టుమిషన్‌కు రూ.12 వేల చొప్పున ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ అందించనుందని పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ పంపులు, ఇందిరా క్యాంటీన్లు, ఆర్టీసీ తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అదే విధంగా కుట్టుమిషన్ల పథకం ద్వారా బీసీ మహిళలు సొంతంగా ఉపాధి పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. భవిష్యత్‌లో ఈ పథకాన్ని మరింత విస్తరించి మహిళలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**మార్నింగ్ వాక్‌తో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్న 'మార్నింగ్ వాక్' కార్యక్రమాల ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రజల అవసరాలను గుర్తించడంతో పాటు, వారికి అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేస్తున్నామని పేర్కొన్నారు.

**మహిళలకు 30 రకాల ఉచిత రక్త పరీక్షలు**
స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 30 రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని ఆలేరు నియోజకవర్గంలో ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

**సర్‌లో యాదాద్రి జిల్లా ప్రథమ స్థానం**
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని బీర్ల ఐలయ్య తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన బీఎల్‌ఓలకు, వారికి సహకరించిన బీఎల్‌ఏలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.




## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్ర

**పాలకవీడు,ఆగస్టు 12(నినాదం):**
కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గుండెబోయినగూడెం, నర్లెంగులగూడెం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతులు, కార్మికుల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, సెప్టెంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## పాటతో ఒక పూట పోస్టర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ ఆగస్టు13 (నినాదం):**
80 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కళాకారులను, కవులను, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన పాటతో ఒక పూట కార్యక్రమం పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను కళాపోషకులను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన పాటతో ఒక పూట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కళాకారులు కళాపోషకులు విద్యార్థులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ ,ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాదుగుల శ్రీనివాస్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, కళాకారుడు నకరేకంటి కిరణ్ కుమార్, నకిరేకంటి వేణు తదితరులు పాల్గొన్నారు.




## మేయర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన

**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 13 (నినాదం):**
నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గురువారం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, హౌసింగ్ పీడీ లోకి లాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈనెల 15న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారుఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారుఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమద్, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే సిట్టింగ్‌లో రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స

### మాల్ లైఫ్‌స్టార్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు



**చింతపల్లి, ఆగస్టు 13 ( నినాదం):**
మండలంలోని మాల్ లైఫ్‌స్టార్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో అరుదైన మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఒకే సిట్టింగ్‌లో రోగికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను ఆర్థో సర్జన్ డాక్టర్ రమేష్ తన వైద్య బృందంతో కలిసి విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని వైద్యుల పర్యవేక్షణలో నడిపించడం విశేషంగా నిలిచింది. రోగి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అందుబాటులోనే ఆధునిక వైద్య సేవలు, క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడంపై వారు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు పి. వినోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ పెద్ద పెద్ద శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా మాల్ లైఫ్‌స్టార్ హాస్పిటల్‌లోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలను తక్కువ ఖర్చుతోనే అందించేందుకు తమ హాస్పిటల్ కృషి చేస్తోందని పేర్కొన్నారు.మోకాళ్ల సమస్యలు, ఆర్థోపెడిక్ సంబంధిత సమస్యలకు నిపుణులైన వైద్యుల ద్వారా ఆధునిక చికిత్సలు అందిస్తున్నామని వారు తెలిపారు. మాల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పి. వినోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ లు కోరారు.ఒకే సిట్టింగ్‌లో రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి, అనంతరం రోగిని నడిపించడం ద్వారా మాల్ లైఫ్‌స్టార్ హాస్పిటల్ వైద్య బృందం తమ వైద్య నైపుణ్యాన్ని చాటుకుందని చెప్పవచ్చు.



## తుల్జా భవాని ఆలయ భూమి పూజలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్

**చింతపల్లి, ఆగస్టు 13(నినాదం):**
మండల పరిధిలోని పాలెంతండాలో నిర్మించనున్న శ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి గురువారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేతావత్ భీల్యా నాయక్ మాట్లాడుతూ తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 50 బస్తాల సిమెంట్‌ను బహూకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కేతావత్ భీల్యా నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, మోతిరాం నాయక్, నేనావత్ రాము నాయక్, బాలాజీ, పరమేష్, నర్సింహ, భీమ నాయక్, శంకర్, గోపాల్ కుమార్, హరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగమ్యగోచరంగా ఆర్అండ్‌బీ రహదారి.. ప్రయాణం నరకప్రాయం!

**అశ్వాపురం, ఆగస్టు 13 (నినాదం):**
మండల కేంద్రం నుంచి మొండికుంట వరకు ఉన్న ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పొడవునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా మారింది. ముఖ్యంగా రాత్రివేళ గుంతలు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై ఏర్పడిన గుంతలు రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో రహదారి దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ వినూత్న నిరసన చేపట్టారు. సీతారామపురం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలో కూర్చొని నిరసన తెలిపారు. వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చడంతో పాటు శాశ్వత ప్రాతిపదికన రహదారి మరమ్మతులు చేపట్టాలని గద్దల రామకృష్ణ కోరారు.

# రైతులకు ఫామ్ పాండ్‌లతో బహుళ ప్రయోజనాలు

- ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకుంటే రైతుకు భరోసా
- అదనపు ఆదాయానికి అవకాశం
- సుస్థిర వ్యవసాయానికి ఫామ్ పాండ్‌లు దోహదం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్
- మల్లారంలో రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ ఫండ్‌ల పనులను ప్రారంభించిన సర్పంచ్ కటికి కిరణ్ కుమార్



**తల్లాడ, ఆగస్టు 13 (నినాదం):** వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా వ్యవసాయ భూముల్లోనే సంరక్షించుకోవడం ద్వారా రైతులు సాగునీటి సమస్యను అధిగమించడంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ అన్నారు. రైతులకు ఉపయోగపడే ఫామ్ పాండ్ నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రైతుకు నీరే జీవనాధారం వర్షం రూపంలో ప్రకృతి ఇచ్చే ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవడం భవిష్యత్ వ్యవసాయానికి పెట్టుబడి" అని అన్నారు. వర్షాకాలంలో పొలాల నుంచి బయటకు వెళ్లిపోయే నీటిని ఫామ్ పాండ్‌లలో నిల్వ చేసుకుంటే అవసరమైన సమయంలో పంటలకు వినియోగించు కోవచ్చని తెలిపారు.

**భూగర్భజలాల పెంపునకు దోహదం**

ఫామ్ పాండ్‌లలో నీటిని నిల్వ చేయడం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు అవకాశం ఏర్పడి భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని సర్పంచ్ తెలిపారు. తద్వారా బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడి రైతులకు సాగునీటి భద్రత పెరుగుతుందని చెప్పారు.

**ఒక పాండ్ ఎన్నో ప్రయోజనాలు**


ఫామ్ పాండ్ కేవలం నీటి నిల్వకే పరిమితం కాదని, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా దీనిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతుకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. పంటలకు అవసరమైన సమయంలో నీటిని అందించడంతో పాటు, అనుకూల పరిస్థితులు మరియు సాంకేతిక సూచనల మేరకు చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

**సుస్థిర వ్యవసాయానికి బాట**

ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాధార వ్యవసాయంపై ఆధారపడే రైతులు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఫామ్ పాండ్‌లు, పంట కుంటలు, చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ చర్యలను గ్రామస్థాయిలో విస్తృతంగా చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతులను రైతులు అవలంబించాలని, పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగిస్తూ నీటి వృథాను అరికట్టాలని కోరారు. మట్టిలో తేమను కాపాడుకోవడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, పంటల అవసరాలకు అనుగుణంగా సాగునీటిని వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరంగా కొనసాగించవచ్చని వివరించారు.

**ప్రతి రైతు ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలి**

ప్రతి రైతు తన పొలంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తే గ్రామంలోనే సాగునీటి భద్రతను పెంచుకోవచ్చని సర్పంచ్ అన్నారు. ఒక రైతు చేపట్టిన మంచి పద్ధతిని చూసి మరో రైతు కూడా ఆచరించేలా ఫామ్ పాండ్‌ల నిర్మాణం, నీటి సంరక్షణను రైతులందరూ ఉద్యమంలా చేపట్టాలనిపిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ, నీటి సంరక్షణ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ వ్యవసాయ భూములను మరింత ఉత్పాదకంగా మార్చుకోవాలని సూచించారు. ఈరోజు మనం పొలంలో నిల్వ చేసే ప్రతి నీటి చుక్క రేపటి పంటకు భరోసా. నీటిని కాపాడుకుంటేనే వ్యవసాయాన్ని కాపాడుకోగలం. ఫామ్ పాండ్‌ల ద్వారా మల్లారం రైతులు నీటి సంరక్షణలో ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలి అని సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహ రావు, కాంగ్రెస్ నాయకులు భూక్యా అంజయ్య, సిపిఎం పార్టీ నాయకులు అయినాల. రామలింగేశ్వర రావు, దుగ్గిదేవర సూర్య నారాయణ, గుడిపల్లి అప్పారావు, బాలు, ఏపీవో కోటయ్య, ఈసీ అరుంధతి, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## ఆలేరులో 24 గ్రాముల డ్రై గంజాయి పట్టివేత

### ఒకరిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు

**ఆలేరు, ఆగస్టు 13(నినాదం):** ఆలేరు పట్టణంలోని కాటమయ్యనగర్‌లో ఎక్సైజ్ అధికారులు బుధవారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో 24 గ్రాముల డ్రై గంజాయి పట్టుబడింది. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతడి వద్ద గంజాయి లభించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో ఎస్సై నిరోషా, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుళ్లు గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, నాగేంద్రబాబు, మహేష్ తదితర సిబ్బంది కాటమయ్యనగర్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా 24 గ్రాముల డ్రై గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి


### మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**ఆలేరు, ఆగస్టు 13(నినాదం):** దేశ ఔన్నత్యం, ఐక్యత, సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలిచే భారత జాతీయ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగురవేయాలని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 2022లో కేంద్ర హోంశాఖ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే అవకాశాన్ని కల్పించిందని ఆమె తెలిపారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ దేశభక్తిని చాటుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, 16వ తేదీన గౌరవప్రదంగా తొలగించి భద్రపరచాలని సూచించారు. జాతీయ జెండా ప్రతి భారతీయుడి స్వాభిమానానికి ప్రతీక అని, దేశ సార్వభౌమత్వానికి చిహ్నమని బాలమణి భాస్కర్ అన్నారు. జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ విద్యార్థులు జాతీయ జెండాలతో నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలేరు ప్రధాన రహదారిపై 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్ర స్వామి, జట్ట సైదులు, రెడ్డబోయిన సైదులు, జే. పరమేశ్వర్, శంకర్ రెడ్డి, మేఘరాజు, పూల నాగయ్య, మల్లేశం, శ్రీధర్, హేమలత, సుజారాణి, స్వర్ణలత, జ్ఞాన ప్రసూన, రాధిక, శోభ, కవిత, జోష్ణతో పాటు సీనియర్ కాడెట్లు సంజయ్, రిత్విక్, రేచల్, భవాని, వర్షిత, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి చెరువులు నింపాలి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 13(నినాదం)** మండలంలో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి గోదావరి జలాలను మండలంలోని అన్ని చెరువులకు మళ్లించి నింపాలని కోరారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో సాగునీటిపై ఆధారపడిన రైతులు పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోతే పంటలకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని, రైతులకు సాగునీరు అందించడంతో పాటు అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు నింపడం ద్వారా భూగర్భ జలాలను పెంచి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని అన్నారు. అలాగే రైతులకు యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో యూరియా యాప్ విధానాన్ని తక్షణమే ఎత్తివేసి, రైతులకు అవసరమైనంత యూరియాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడే పరిస్థితిని నివారించాలని అన్నారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి, పంటలను కాపాడేందుకు అవసరమైన సాగునీరు, ఎరువులు అందించాలని గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గొర్రెపాటి వీరస్వామి ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు ఎస్ కె షబ్బీర్,వీరబాబు పాల్గొన్నారు



## అంబేడ్కర్ విగ్రహ పునఃస్థాపనపై వినతి

**అశ్వాపురం, ఆగస్టు 13(నినాదం):** అశ్వాపురం మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం అత్యంత విచారకరమని దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన ప్రదేశంలోనే విగ్రహాన్ని తిరిగి పూర్తి గౌరవప్రతిపత్తులతో పునఃస్థాపించేందుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డి. వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించి నేటికి పది రోజులు గడుస్తున్నా అధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం శోచనీయమన్నారు. అంబేడ్కర్ విగ్రహం దళిత, బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. విగ్రహ తొలగింపును నిరసిస్తూ గతంలో శాంతియుతంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టామని, ప్రజల మనోభావాలు, సెంటిమెంట్‌ను గౌరవించి జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. విగ్రహ పునఃస్థాపనకు అవసరమైన అన్ని ప్రభుత్వ నిబంధనలు, అనుమతులను పాటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అధికారులు ఇకనైనా ఆలస్యం చేయకుండా సానుకూల నిర్ణయం తీసుకుని సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, చట్టపరంగా, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాలువ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ పనులను వేగవంతం చేయాలి

- నీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ..
- సీతారామ ప్రాజెక్టు పనులపై సుదీర్ఘ చర్చ
- మూడో నుంచి నాలుగో పంప్ హౌస్ మధ్యలో 532 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి
- జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి

సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు



**రూ.45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి...**

మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ.45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

**సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల**

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్ని సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పైప్ లైన్ నిర్మాణం పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ములకలపల్లి మండలం కమలాపురంలోని మూడో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట మండలం లోని నాలుగో పంప్‌హౌస్ వరకు కాలువ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే నాలుగో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలను కాలువల ద్వారా అందించే ప్రతిపాదనలకు బదులుగా పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి, నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు.

**జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి...**

జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కొనసాగితే ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతుల పంటలను రక్షించేందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా మరోసారి సాగునీటిని విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనులను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# కదం తొక్కిన విద్యార్థి లోకం

- స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఛలో కలెక్టరేట్
- పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలి
- విడుదల చేయని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తాం
- విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసి వేధిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగక్రిష్ణ
- జిల్లా జాయింట్ సెక్రటరీ వేణుగోపాల్‌కి వినతి పత్రం అందజేత




**కొత్తగూడెం, ఆగస్ట్ 13(నినాదం):**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో గురువారం ఛలో కలెక్టరేట్ నిర్వహించడం జరిగింది. జిల్లా జాయింట్ సెక్రటరీ వేణుగోపాల్‌కి వినతి పత్రం అందజేత ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ?10,814 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని, ఫీజులు చెల్లించలేదనే పేరుతో విద్యార్థుల సర్టిఫికె ట్లను కళాశాలల్లోనే నిలిపివేసి తీవ్రంగా వేధిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్స్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని విమర్శించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపో వడంతో ఆ భారాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు కాగా, వాటిని విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు,మెమోలు, ఇతర విద్యా పత్రాలను కళాశాలలు తమ వద్ద ఉంచుకుని విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోంద న్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల చదువును బాధ్యతగా చూడాలి తప్ప, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక ప్రయోజనాలకు విద్యార్థులను బలిచేయకూడదని అన్నారు. పెండింగ్ నిధులను విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధాన వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచా లంటే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్స్‌ను ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేసే విధంగా శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్, మాదాసు అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు కేస సందీప్, బొల్లి తేజ, సాయి సంతోష్, ముదిగొండ ప్రశాంత్, తరుణ్, పృథ్వి, నాయకులు సాయి కిరణ్, వీరభద్రం, భాను చరణ్, ప్రేమ్, సాయి విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకుల టెండర్లలో అక్రమాలు అరికట్టాలి!

- నాసిరకం సరఫరాదారులను వెంటనే 'బ్లాక్ లిస్ట్'లో పెట్టాలి
- పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బి.వీరభద్రం డిమాండ్
- జోనల్ అధికారి అపర్ణకు వినతిపత్రం సమర్పణ। విచారణ జరపాలని డిమాండ్

**కొత్తగూడెం, ఆగస్ట్ 13(నినాదం):**

సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల టెండర్లు, సామగ్రి కొనుగోళ్లలో పూర్తి పారదర్శకత పాటించాలని, పేద విద్యార్థుల సంక్షేమ నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) జిల్లా అధ్యక్షులు బి.వీరభద్రం తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు. గురుకులాల్లో జరుగుతున్న టెండర్ల అక్రమాలపై స్వతంత్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురుకులాల జోనల్ అధికారి అపర్ణకు పిడిఎస్ యూ ప్రతినిధుల బృందం గురువారం వినతిపత్రం అందజేసింది.

**అధికారులు - కాంట్రాక్టర్ల కుమ్మక్కు?**

ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బుర్ర వీరభద్రం మాట్లాడుతూ... గురుకుల విద్యాలయాల్లో కాంట్రాక్టర్లు, కొందరు ప్రిన్సిపాళ్లు, అధికారులు అంతర్గతంగా కుమ్మక్కై అక్రమాలకు తెరలేపారని తీవ్ర ఆరోపణలు చేశారు. మార్కెట్ ధరల కంటే అధిక ధరలకు కొనుగోళ్లు చూపడం, విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులు, సామగ్రిని సరఫరా చేయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల సంక్షేమాన్ని పణంగా పెడుతున్న టెండర్ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,



వారిని తక్షణమే 'బ్లాక్ లిస్ట్'లో చేర్చాలని స్పష్టం చేశారు. ''విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కేటాయించే ప్రజాధనం దళారులు, కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు. ప్రతి రూపాయికి లెక్క చెప్పాల్సిందే.''నని డిమాండ్ చేశారు.

**ప్రజా సమక్షంలో లెక్క తేల్చాలి**

గురుకులాల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి.వీరభద్రం పలు కీలక డిమాండ్లను అధికారి దృష్టికి తీసుకెళ్లారు. టెండర్ పత్రాలు, ఎల్1, ఎల్2 వివరాలు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్ల వివరాలను అందరికీ అందుబాటులో ఉంచాలని తెలిపారు. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో భౌతిక తనిఖీలు చేపట్టాలని, సరఫరా అవుతున్న సరుకులు, విద్యార్థులకు అందుతున్న సామగ్రి నాణ్యతపై స్వతంత్ర క్వాలిటీ టెస్టులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విచారణలో అక్రమాలు రుజువైతే సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్లపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,?గురుకులాల్లో విద్యా బోధనతో పాటు విద్యార్థుల ప్రాథమిక వసతుల కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిఘా ఉంచాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ ముఖ్య నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.